# ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్ గారు






మెదక్ జిల్లా, ప్రతినిధి బాలా గౌడ్ (శుభోదయం న్యూస్):

జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని పలు గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను, వివాదాలను, పోలీసు సంబంధిత ఇబ్బందులను జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ గారికి నేరుగా వివరించారు. కార్యక్రమంలో ఎస్పీ గారు ఒక్కొక్క ఫిర్యాదుదారునితో వ్యక్తిగతంగా మాట్లాడి వారి సమస్యలపై పూర్తి వివరాలు తెలుసుకుని, సమస్య లను క్షుణ్ణంగా పరిశీలించి, వెంటనే సంబంధిత సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సబ్ఇన్స్పెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. కొన్నింటిపై సంబంధిత ఎస్.ఎచ్.ఓ లతో ఫోన్‌లో మాట్లాడి త్వరితగతిన చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని, ఎలాంటి పైరవీలు లేకుండా నేరుగా పోలీస్ అధికారులను సంప్రదించాలని, చట్టపరమైన మార్గంలో ప్రతి ఒక్కరికీ న్యాయం అందించడం మా ప్రధాన బాధ్యతని, పోలీస్ వ్యవస్థ ప్రజల కోసం ఉందని, ఎవరి జోక్యం లేకుండా నిర్భయంగా తమ సమస్యలను వెల్లడించాలని,ఇప్పటికే ప్రజావాణి ద్వారా పరిష్కారమైన అనేక కేసులు ప్రజల్లో నమ్మకాన్ని పెంచాయని ఎస్పీ గారు తెలిపారు.

## సిబిఐటిలో పురుషుల బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం

హైదరాబాద్, (శుభోదయం న్యూస్):





ఉస్మానియా విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల పురుషుల బ్యాడ్మింటన్ పోటీలు ఈరోజు ఉదయం 10 గంటలకు ప్రారంభమైనాయి, ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా డీన్, ఫిజికల్ ఎడ్యుకేషన్, అంతర్ కళాశాలల పోటీల సెక్రటరి ప్రొఫెసర్ రాజేష్ కుమార్, విశిష్ట అతిథిగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సివి నరసింహులు, అతిథులుగా వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పివిఆర్ రవీందర్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ఆర్ రాజేశ్వరి పాల్గొన్నారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ మొత్తం 28 జట్లు పాల్గొంటున్నాయని టోర్నమెంటును నాకౌట్ పద్ధతిలో నిర్వహిస్తామని తెలిపారు, విశిష్ట అతిథి మాట్లాడుతూ క్రీడల యొక్క ప్రాముఖ్యతను మరియు ఉస్మానియా విశ్వవిద్యాలయము మాకు ఏ టోర్నమెంట్ నిర్వహణ బాధ్యతలు అప్పగించిన దానిని సమర్థవంతంగా నిర్వహిస్తామని తెలిపారు, ముఖ్య అతిథి మాట్లాడుతూ క్రీడల ద్వారా విద్యార్థులలో శారీరిక దారుఢ్యం మరియు మానసిక ఒత్తిడి నుంచి ఉండవచ్చు అని తెలియజేశారు అంతేగాక ఈ టోర్నమెంట్ నిర్వహణకు చక్కటి ఏర్పాట్లు చేసినటువంటి వ్యాయామ విద్యా విభాగ ము ను మరియు చైతన్య క్రీడ సభ్యులను అభినందించారు అనంతరం అతిధులందరూ క్రీడాకారులతో పరిచయ కార్యక్రమం జరిగినది.

## చైల్డ్ పోర్నోగ్రఫీ కేసులో ఇద్దరికీ 1 సంవత్సరం జైలు శిక్ష మరియు ఒక్కోకరికి 7000 రూపాయల చొప్పున జరిమానా

-జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్

మెదక్ జిల్లా, ప్రతినిధి బాలా గౌడ్ (శుభోదయం న్యూస్):



మహ్మద్ రిజ్వాన్ మరియు సాబీర్ మియా అనే ఇద్దరు వ్యక్తులు చైల్డ్ పోర్నోగ్రఫీకి సంబంధించిన అశ్లీల వీడియోలు, ఫోటోలు తమ వద్ద భద్రపరచి, వాటిని ఇతరులకు పంపినట్లు విచారణలో తెలింది. పక్క సమాచారం అందిన వెంటనే స్పందించిన షీ టీమ్ సిబ్బంది ఇద్దరినీ గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం 14 మే 2022న తూప్రాన్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ యాదగిరిరెడ్డి గారు కేసు నమోదు చేశారు. అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ సీఐ శ్రీధర్ గారు సమగ్ర దర్యాప్తు నిర్వహించి, అవసరమైన సాక్ష్యాలను సేకరించి కోర్టుకు సమర్పించారు. కేసు విచారణలో నిందితులపై ఆరోపణలు స్పష్టంగా రుజువుకావడంతో, జిల్లా ఫస్ట్ క్లాస్ సెషన్స్ జడ్జి శ్రీమతి సుభావాలి గారు ఇద్దరికీ ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.7,000 చొప్పున జరిమానా విధించిన్నారని జిల్లా ఎస్పీ గారు తెలిపినారు. ఈ కేసు విజయవంతంగా నడిపేందుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాలయ్య గారు, కోర్ట్ లైయాసనింగ్ ఆఫీసర్ ఎస్ఐ విట్టల్ గారు, కానిస్టేబుల్ కృష్ణ గౌడ్, నాగరాజు సహకరించారు. ఇలాంటి బాలలపై నేరాలకు పాల్పడేవారిపై మెదక్ జిల్లా పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని, చట్టం ఎవరినీ వదలదని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ గారు హెచ్చరించారు. శిక్ష పడడంలో కృషి చేసిన సిబ్బందిని జిల్లా ఎస్పీ గారు అభినందించారు.

## ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటరు కీలకం జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ గారు

మెదక్ జిల్లా, ప్రతినిధి బాలా గౌడ్ (శుభోదయం న్యూస్):



స్థానిక సంస్థల ఎన్నికలు మెదక్ జిల్లాలో శాంతియుతంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేందుకు ప్రతి ఓటరు మరియు ప్రతి పౌరుడు సహకరించాలని జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ గారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఓటర్లకు ముఖ్య సూచనలు జారీ చేశారు.ఓటర్లకు ఎస్పీ గారి సూచనలు మీ పేరు తాజా ఓటర్ జాబితాలో ఉన్నదో లేదో తప్పనిసరిగా పరిశీలించండి. మీ పోలింగ్ స్టేషన్ వివరాలు ముందుగానే తెలుసుకోండి పోలింగ్ రోజున ఇతర వ్యాలిడ్ ప్రభుత్వ ఫోటో గుర్తింపు కార్డు తప్పనిసరిగా తీసుకురండి తెలియని వ్యక్తులకు ఓటర్ లేదా ఓటర్ స్లిప్ ఇవ్వకూడదు. పోలింగ్ కేంద్రంలో క్యూలో నిలబడి సిబ్బంది సూచనలు పాటిస్తూ మీ ఓటు హక్కును వినియోగించుకోండి పోలింగ్ కేంద్రం పరిసరాల్లో, ముఖ్యంగా 100 మీటర్ల పరిధిలో ప్రచారం పూర్తిగా నిషేధం. ఎవరు ప్రచారం చేసినా, బెదిరించినా, మభ్యపెట్టినా వెంటనే సమీప పోలీసు సిబ్బందికి సమాచారం ఇవ్వండి వికలాంగులు, వృద్ధులు, మహిళలకు ముందుగా ఓటు హక్కు వినియోగించుకునేలా అవకాశం కల్పించండి వేరొకరి పేరు మీద ఓటు వేయడానికి ప్రయత్నించడం చట్టరీత్యా నేరంబీ అలాంటి వారిపై కఠినచర్యలు తీసుకుంటామని ఎస్పీ గారు హెచ్చరించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద గుమిగూడడం నిషేధంబీ ఉల్లంఘనలపై చర్యలు తీసుకోబడతాయి. కౌంటింగ్ అనంతరం విజయోత్సవ ర్యాలీలు నిర్వహించాలంటే ముందస్తు అనుమతి తప్పనిసరి. సౌండ్ సిస్టమ్, బాణాసంచా వినియోగం కోసం కూడా పోలీసు అనుమతి తప్పనిసరి ఎన్నికలు శాంతియుతంగా జరగేందుకు నియమాలు పాటిస్తూ, ప్రజాస్వామ్య హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని ఎస్పీ గారు జిల్లా ప్రజలను విజ్ఞప్తి చేశారు.

## మార్పు కోసం మా ప్రయత్నం పెద్దగోపతి గ్రామ స్వతంత్ర అభ్యర్థి రమాదేవి వెల్లడి

కొనిజర్ల మండలం, రిపోర్టర్ (శుభోదయం న్యూస్):





ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం పెద్దగోపతి గ్రామంలో స్వతంత్ర అభ్యర్థిగా పిడియాల రమాదేవి నామినేషన్ దాఖలు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో కుల వివక్షత వర్ధిల్లుతుందని కుల అహంకారంతో అగ్ర నాయకులు అధికారం చాలా ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు గ్రామంలో చదువుకోని వాళ్ళు ఈరోజు రాజకీయం నడిపిస్తుంటే, చదువుకొని విద్యావంతులుగా ఉన్న నేను గ్రామ అభివృద్ధిలో పోటీ పడాలని ఉత్సాహంతోనే నామినేషన్ దాఖలు చేయడం జరిగింది అన్నారు ఈరోజు పెద్దగోపతి గ్రామంలో రానున్న సర్పంచ్ ఎన్నికల్లో కులానికి మరియు కలానికి మధ్య యుద్ధం జరగబోతుందని దానికి ప్రజలు ఎటువైపు నిలబడతారు తెలుసుకోవాలన్నారు కుల మతాలను ప్రోత్సహించే రాజకీయాలను యువత ఈ ఎన్నికల ద్వారా తిప్పుకొట్టాలన్నారు మాలో కలిగిన ఈ చైతన్యం రేపటి రేపటి యువతకు ఆదర్శంగా నిలవడానికి మా ఈ ప్రయత్నం అని వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు యువత రాజకీయాలకు వచ్చినప్పుడే దేశ అభివృద్ధి జరుగుతుంది: స్వతంత్ర అభ్యర్థి పిడియాల రమాదేవి గారికి అంబేద్కర్ యువజన సమైక్య సంఘం అధ్యక్షులు కోల నవీన్ కుమార్ కంగ్రాజులేషన్స్ తెలియజేశారు ఈ సందర్భంగా వారు ఒక ప్రకటన మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో యువతని ప్రధాన పాత్ర అని యువత రాజకీయాలకు వచ్చినప్పుడే దేశ అభివృద్ధి పూర్తిగా జరుగుతుందని అన్నారు కులవ్యవక్షత అంటరానితనం పై యువత పోరాడాలని పిలుపునిచ్చారు రమాదేవి గారి గెలుపుపై యువత ముందుండి ఆమెకు అత్యధిక మెజారిటీ గెలిపించే బాధ్యతను స్థానిక యువత తీసుకోవాలన్నారు వారి యొక్క ప్రచార కార్యక్రమాల్లో మా సంఘం పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు

## ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా పాపన్నపేట సర్పంచ్ అభ్యర్థి లింగంపేట పావని నరేందర్ గౌడ్

పాపన్నపేట మండలం,
రిపోర్టర్ ఎం రవీందర్(శుభోదయం న్యూస్):



పాపన్నపేట గ్రామపంచాయతీ సర్పంచ్ గా తనను ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పాపన్నపేట సర్పంచ్ అభ్యర్థి లింగంపేట పావని నరేందర్ గౌడ్ అన్నారు. సోమవారం ఆయా వార్డులో ఇంటింటికి వెళ్లి తన ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తానని వార్డు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని పేర్కొన్నారు.వార్డు సభ్యులుగా పంచాయతీ పాలకవర్గంలో గ్రామ ప్రజలకుఅందుబాటులో ఉంటూ వార్డులో మౌలిక సదుపాయాలను కల్పిస్తానని తెలిపారు. గ్రామంలోని వ్యక్తిగతంగా ప్రతి ఓటర్లను కలుస్తూ ప్రచారాన్ని సాగిస్తున్నారు. తన కు కేటాయించిన బ్యాటు గుర్తుపై ఓటు వేసి విజయాన్ని అందించగలరని ప్రచార జోరు పెంచుతూ వేడుకుంటున్నారు.

## ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా పాపన్నపేట సర్పంచ్ అభ్యర్థి లింగంపేట పావని నరేందర్ గౌడ్

పాపన్నపేట మండలం,
రిపోర్టర్ ఎం రవీందర్(శుభోదయం న్యూస్):



పాపన్నపేట గ్రామపంచాయతీ సర్పంచ్ గా తనను ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పాపన్నపేట సర్పంచ్ అభ్యర్థి లింగంపేట పావని నరేందర్ గౌడ్ అన్నారు.సోమవారం ఆయా వార్డులో ఇంటింటికి వెళ్లి తన ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తానని వార్డు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని పేర్కొన్నారు.వార్డు సభ్యులుగా పంచాయతీ పాలకవర్గంలో గ్రామ ప్రజలకుఅందుబాటులో ఉంటూ వార్డులో మౌలిక సదుపాయాలను కల్పిస్తానని తెలిపారు. గ్రామంలోని వ్యక్తిగతంగా ప్రతి ఓటర్లను కలుస్తూ ప్రచారాన్ని సాగిస్తున్నారు. తన కు కేటాయించిన బ్యాటు గుర్తుపై ఓటు వేసి విజయాన్ని అందించగలరని ప్రచార జోరు పెంచుతూ వేడుకుంటున్నారు.

## ఖని ప్రెస్ క్లబ్ జాయింట్ సెక్రటరీగా సురభి శ్రీధర్ ఏకగ్రీవ ఎన్నిక

గోదావరిఖని టౌన్, రిపోర్టర్(శుభోదయం న్యూస్):



గోదావరిఖని ప్రెస్ క్లబ్ జాయింట్ సెక్రటరీగా, సురభి శ్రీధర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన పాత్రి కేయుల సర్వ సభ్య సమావేశం లో ప్రెస్ క్లబ్ నూతన కార్య వర్గాన్ని ఏకగ్రీవం ఎన్ను కున్నారు. దీనిలో భాగంగా సురభి శ్రీధర్ ను ప్రెస్ క్లబ్ జాయింట్ సెక్రటరీగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం సురభి శ్రీధర్ మాట్లాడారు.తనపై నమ్మకంతో క్లబ్ జాయింట్ సెక్రెటరీగా ఎన్నుకున్నం దుకు అధ్యక్ష మాధవరావు,ప్రధాన కార్యదర్శ గడ్డం శ్యాం కుమార్ తో పాటు కార్యవర్గ సభ్యులందరికీ ధన్య వాదములు తెలుపు కుంటున్నాను.అని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమాని కి తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. సురభి శ్రీధర్ ఎన్నిక పట్ల పాత్రికేయులతో పాటు పలువురు హర్ష వ్యక్తం చేశారు.

## జాతీయస్థాయి వాలిబాలు పోటీలకు ఎంపికైన దళిత బిడ్డ

మంగపేట మండల,
రిపోర్టర్- తులసి(శుభోదయం న్యూస్):



ములుగు జిల్లా మంగపేట మండలం తిమ్మంపేట గ్రామానికి చెందిన నిరుపేద దళిత విద్యార్థి గోనె జగన్ ప్రస్తుతం హనుమకొండ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్నాడు,చదువుతో పాటు అతనికి మొదటి నుండి వాలీబాల్ ఆట అంటే చాలా ఇంట్రెస్ట్ ఉండడంతో తల్లి దండ్రులు గోనె రామయ్య, రజిత కొడుకుకి మంచి ప్రోత్సాహం ఇచ్చి అతనికి అండగా నిలబడ్డారు.తల్లి తండ్రి ల ప్రోత్సాహంతో వాలి బాలు జాతీయస్థాయి శిబిరానికి ఎంపికైడు ,జాతీయ స్థాయి పోటీలకు ఎంపీక అయినందుకు ఉపాధ్యాయలు శు భాకాంక్షలు తెలుపుతూ చదువు తో పాటు క్రీడాల్లో రానించి నందుకు అభినంద నలు తెలిపారు. రాజన్న సిరిసిల్లా జిల్లాల్లో నవంబర్ 29 నుండి డిసెంబర్ 2 వరకు జరిగిన రాష్ట్ర స్థాయి జూనియర్ వాలీబాల్ ఛాంపియన్ షిప్ పోటీల్లో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు రాజస్థాన్లో డిసెంబర్ 16 నుంచి 21 వరకు జరిగే జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యాడు అండర్ –18లో జూనియర్ విభాగం శిబిరానికి ఎంపికై ప్రస్తుతం శిక్షణలో ఉన్నాడు. విద్యార్థి జగన్ జాతీయ స్థాయిలో రాణించి గ్రామానికి మంచి పేరు తేవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

